నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

గురువారం 19 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 19, 2023

NALGONDA

పేజీలు : 12
PAGES


# పేదలకు సన్న బియ్యం



## రేషన్ కోటాలో సన్న బియ్యం ఇవ్వనున్న ప్రభుత్వం

మేనిఫెస్టోలో పొందుపర్చిన బీఆర్ఎస్

ఉమ్మడి జిల్లాలో 10.06 లక్షల కార్డులు

32.15లక్షల మందికి ప్రయోజనం

హర్షం వ్యక్తం చేస్తున్న సామాన్య ప్రజలు



తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికీ సన్నబియ్యం అందజేసేలా సీఎం కేసీఆర్ నిర్ణయించారు. వచ్చే ప్రభుత్వంలో అమలు చేస్తామని బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించారు. దాంతో రానున్న రోజుల్లో తాము కూడా సన్నబియ్యమే తినే అవకాశం ఉన్నదని సామాన్య ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పేదలకు రూపాయికి కిలో బియ్యాన్ని నాటి సీఎం దివంగత ఎన్టీఆర్ దగ్గర చేస్తే, అదే పేదలకు సన్న బియ్యం ఇస్తామని ప్రకటించి నేటి సీఎం కేసీఆర్ మరింత దగ్గర చేసే విధంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 32 లక్షల మందికి ఈ ప్రయోజనం చేకూరనున్నది. ప్రతి నెలా 32,15,799 మందికి 19,294 మెట్రిక్ టన్నుల బియ్యం అందజేస్తుండగా, బీఆర్ఎస్ సర్కార్ హ్యాట్రిక్ కొట్టాక వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి వీరందరికీ సన్న బియ్యం అందనుంది.

– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్18 (నమస్తే తెలంగాణ)

5లో..



సూర్యాపేట జనరల్ దవాఖానలో ఓపీ కోసం క్యూ లో నిలబడ్డ జనం



# సర్కారు వైద్యానికి క్యూ

**నాడు 8వేలు.. నేడు 85వేలకు చేరిన ఓపీ సేవలు**

4లో..

స్వరాష్ట్రంలో బలోపేతమైన ప్రభుత్వ దవాఖానలు

గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయికి చేరువైన ఆధునిక వైద్యం

ఎక్కడికక్కడ పల్లె, బస్తీ దవాఖానల ఏర్పాటు.. జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల అందుబాటులో అత్యాధునిక పరికరాలు..

అన్ని రోగాలకు చికిత్సలు

ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో పెరిగిన నమ్మకం.. తగ్గిన వైద్య ఖర్చులు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. పేదలకు అత్యాధునిక వైద్యం అందించేందుకు సీఎం కేసీఆర్ ప్రభుత్వ దవాఖానలను బలోపేతం చేశారు. డాక్టర్లు, వైద్య సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించారు. అన్ని రకాల వైద్య పరికరాలను సమకూర్చడంతో డయాగ్నోస్టిక్స్‌తోపాటు శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. దాంతో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందుతున్నాయి. నాడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్నవారే ప్రభుత్వ ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. దాంతో ఓపీ సేవలు పదింతలు పెరిగాయి. 2014కు ముందు సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఒక నెలలో 8వేలకు మించి ఓపీ సేవలు ఉండకపోగా నేడు 85 వేలకుపైగా నమోదవుతున్నాయి. నాడు పది మంది కూడా అడ్మిట్ అయ్యి చికిత్స పొందకపోగా నేడు వేల మంది అడ్మిట్ అయ్యి సంతోషంగా ఇంటికి వెళ్తున్నారు. ఇక విస్తృతంగా పల్లె, బస్తీ దవాఖానలతోపాటు జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల అందుబాటులోకి రావడంతో ఆధునిక వైద్యం ప్రజలకు చేరువైంది.

– సూర్యాపేట, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ)

# స్వరాష్ట్రంలోనే తండాల అభివృద్ధి

తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే

అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు ఓటు వేయండి.. మరింత ప్రగతి సాధిద్దాం

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

2లో..



మిర్యాలగూడ మండలం కేశవపురంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు బొట్టుపెట్టి ఆశీర్వదిస్తున్న మహిళ

# నల్లగొండను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతా..

మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తా

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



నల్లగొండలో ప్రగతి నివేదిక కరపత్రం అందిస్తూ ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

3లో..

ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# సద్వినియోగం చేసుకోవాలి

జిల్లాలో 213 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు : అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నల్లగొండ : ఆర్జాలబావి వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీసీఓ వెంకటేశ్వర్లు

3లో..